క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

జిల్లా వైద్యాధికారి చందులాల్

మెదక్ అర్బన్, జనవరి7 ప్రభాతవార్త:
క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యాధికారి చందులాల్ అన్నారు. శనివారం తన ఛాంబర్‌లో క్యాన్సర్‌కు సంబంధించిన ఫ్లిప్ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలిదశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించి పరీక్షలు చేసుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించుకోవచ్చని చెప్పారు. మన దేశంలో ప్రతి ఏడు గంటలకు ఒక వ్యక్తి సర్వకల్ క్యాన్సర్‌తో మరణిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి నాలుగు గంటలకు ఒక వ్యక్తి బెస్ట్ క్యాన్సర్ బారిన పడుతూ కేసులు నమోదవుతున్నాయని అన్నారు. ఓరల్, క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి రకాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే లైన్స్ ఆఫీసర్ నవీన్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ గంగాధర్‌గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

5 కిలోల బియ్యాన్ని తగ్గించొద్దు

వెల్దుర్తి, జనవరి7 ప్రభాతవార్త: జనవరికి సంబంధించిన రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీలో 5 కిలోల తగ్గించే యోచన ఉన్నట్లు ప్రభుత్వం చెబుతుందని, అందుకు పేదలకు పంపణీ చేసే బియ్యాన్ని 10 కిలోల చొప్పున పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ, నాయకులు కొమ్ము శేఖులు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయం నుండి పేదలకు పంపిణీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు రేషన్ దుకాణాల ద్వారా ఒక్కొక్కరికీ 10 కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నాయని, ప్రస్తుతం 5 కిలోలు తగ్గిస్తున్నారని, అలాంటి నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. ఎన్నో ఆరోగ్య సంస్థలు సగటున ప్రతి మనిషికి నెలకు 15 కిలోల బియ్యం అవసరం ఉంటాయని తెలిపాయన్నారు. ఒక్కొక్కరికీ 15 కిలోలు చొప్పున బియ్యం ఇవ్వాల్సి ఉండగా, 10 కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేదలకు కడుపునిండా బియ్యం కోటాను పెంచి ప్రతి ఒక్కరికి 10 కిలోల చొప్పున పంపిణీ చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ సీనియర్ శేఖులు, యాదగిరి మాదిగ, పరశురాములు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఆస్కి బృందం సభ్యులు

సిద్దిపేటలో పర్యటించిన ఆస్కి బృందం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజల జీవన విధానం మెరుగుపరుచుటలో భాగంగా మార్కెట్‌లో ఉండాల్సిన మౌలిక సదుపాయాలకు తీసుకోవాల్సిన చర్యలుకు గానూ తగు సలహాలు, సూచనలు ఇవ్వడానికి హైదారాబాద్‌కు చెందిన నలుగురు ఆస్కి బృందం సభ్యులు శనివారం జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఆస్కి బృందం సభ్యులు నేహాల్‌రెడ్డి, సంస్కృత, దీపలు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఉన్న సౌకర్యాలు, పరిశుభ్రత, కూరగాయలు అమ్మె తీరును చూసి సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సౌకర్యాలు చాలా బాగున్నాయని కితాబు ఇచ్చారు. అనంతరం ఆస్కి బృందం సభ్యులు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్, వాటర్ బాడీస్, గ్రీన్ స్పెసెస్,టూరిస్ట్ ప్రాంతాలు పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు.

పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా ముందుకు సాగాలి

బిజెపి నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే

బూత్ కమిటీ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
బూత్, కమిటీలు, శక్తి కేంద్రాలు పార్టీ బలోపేతానికి మూల స్థంభాలని.. రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తేవడమే ధ్యేయంగా ముందుకు సాగా లని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వ ర్‌రావు దేశ్ పాండే పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో కొండా భూదేవి ఫంక్షన్ హాల్‌లో శనివారం అ పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ బూత్, శక్తి కమిటీల సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి ఇస్తున్న నిధులు, పేదలు, రైతులు, మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిం చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయిస్తే రాష్ట్ర సర్కారు దొంగచాటున కాజేసి సర్పంచ్‌లకు తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో ఒక సమయంలో 119 నియోజకవర్గాలలో బూత్, శక్తి కమిటీల సమ్మేళనం నిర్వ హించడం విశేషమన్నారు. కేంద్ర అమలు చేస్తున్న పథకాలను బూత్ స్థాయి కార్యకర్తలకు తెలియజేయడానికి ప్రధాని మెడీ, పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా చేతుల మీదుగా సరల్ యాప్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోషల్ మీడియా ద్వారా కేంద్ర ప్రభుత్ వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడానికి ఈ యాప్ ఎంతో పయోగడు తుందన్నా రు. చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు మల్లేశం యాదవ్ మాట్లాడారు. పార్టీ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్‌రావు, నరేష్, గుండ్ల జనార్ధన్, పర్శరాములు, భూమయ్యగౌడ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి7 ప్రభాతవార్త:
టీఎస్‌యూటీఎఫ్ డైరీ, మెదక్ జిల్లా క్యాలెండర్‌ను శనివారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ విద్యారంగం పట్ల నిబద్ధత గల సంఘం టీఎస్‌యూటీఎఫ్ అని కొనియాడారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, పద్మారావులు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ నిరంతర పని చేస్తుందని, ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. గత ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు లేకపోవడతో అనేక మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండానే ఉద్యోగ విరమణ చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 317 అప్పీల్స్‌ను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ నెల 13, 14వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి, రవీందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి భీమ్లా, శేఖర్, షకీర్ అలీ, సుధాకర్, మదక్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, హవేళిఘనపూర్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కొల్చారం మండల కోశాధికారి బాబు, టేక్మాల్ మండల బాధ్యులు రమేష్, సీనియర్ నాయకులు యేసయ్య, గణేష్, మల్లేష్, రాందాస్ తదతరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

ములుగు, జనవరి 7 (ప్రభాతవార్త): ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన కొత్తూరులో చోటుచేసుకుంది.ఎస్ఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరుకు చెందిన పెద్దోళ్ళ బాబు(35) గ్రామంలో కూలిపని చేసుకుంటూ జీవనం గడిపేవాడు. కాగా తన తల్లి మొదటి వర్ధంతి సందర్భంగా బుధవారం సాయంత్రం 4 గంటలకు తన తల్లి యొక్క బట్టలను గ్రామంలోని చెరువులో కలపడానికి వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు పరిసర ప్రాంతంలో వెతకగా కనిపించలేదు. రెండు రోజుల తర్వాత శనివారం ఉదయం కొక్కొండ శివారులో గల చెరువులో శవమై తేలాడు. ఈ విషయం స్థానికులు మృతుని కుటుంబసభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

రామచంద్రాపురం, జనవరి 7, ప్రభాతవార్త: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 17 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్‌లతో కలిసి మంత్రి హరీష్ రావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్దేశించిన సమయంలోగా థీమ్ పార్కును నిర్మించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే మయూరినగర్ కాలనిలో బస్తీ దవఖానను ఏర్పాటు చేస్తామని అన్నారు. కాకతీయ నగర్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పట్టణాల అభివృద్ధికి టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ఎంతగానే కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రజలందరూ ఆరోగ్యంపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. ఇప్పుడున్న జీవన శైలీలో ప్రతి ఒక్కరు వాకింగ్ అనేది చాలా అవసరం అన్నారు. ఈ మధ్య వచ్చిన ఒక సర్వే ఆధారంగా భారతదేశంలోనే నాన్ వెజ్ ఎక్కువగా తినేది తెలంగాణ రాష్ట్రమని, తక్కువగా తినేది రాజస్థాన్ రాష్ట్రమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు మేలు చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

థీమ్ పార్క్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్ రావు

ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపా ల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జెడ్పీవైస్‌చైర్మన్ ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు సింధుఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, ఎంపీపీలు సుష్మశ్రీవేణుగోపాల్‌రెడ్డి, దేవానంద్ ముదిరాజ్, జెడ్పీటీసీలు, సుప్రజావెంకట్‌రెడ్డి, గంగుల సుధాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకేతికి ఆలయంలో మాజీ డీజీపి దినేష్‌రెడ్డి సన్మానిస్తున్న అర్చకుల దృశ్యం

కేతకి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ డీజీపి

ఝరాసంగం, జనవరి 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ డీజీపి దినేష్‌రెడ్డి శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ డీజీపి దంపతులు ఆలయ ఆవరనలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకోగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా ఆలయంలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ డీజీపి దంపుతులను ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో దినేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. డీజిపి వెంట జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశం, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



తిరుమల శ్రీవారి సన్నిధిలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, జనవరి 7 (ప్రభాతవార్త): కలియుగ దైవం, తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని శనివారం టిటిడి బోర్డు మెంబర్ మురంశెట్టి రాములుగుప్తతో కలిసి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడుకొండల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశీర్వాదంతో సిఎం కెసిఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో పేదల సంక్షేమానికి అంకితమవ్వాలని మొక్కనట్లు తెలిపారు. ముఖ్యంగా సిఎం కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ చక్కటి ఫలితాలు సాధించాలని, దేశ ప్రజల ఆకాంక్ష మేరకు ఇక్కడి ప్రజా సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర, గజ్వేల్ ప్రజలు బాగుండాలని మున్సిపల్ అభివృద్ధి శరవేగంగా జరగాలని, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతుల తో వర్ధిల్లాలని స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాచగిరి ఆలయ కమిటీ సభ్యులు నంగునూరి సత్యనారాయణ, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, పద్మరావు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం

తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి7 ప్రభాతవార్త:
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యాభోదనలో సమూల మార్పులు తీసుకురావాల్సింది పోయి కనీస సౌకర్యాలు తీర్చలేని స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం దిగజారిందని తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో జరిగిన మెదక్ జిల్లా తపస్ కార్యవర్గ సమావేశానికి తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తపస్ జిల్లా శాఖ ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు రాకపోవడం నుండి పెండింగ్‌లో డీఏ, పీఆర్సీలతో పాటు బదిలీలు, ప్రమోషన్ల వంటి అనేక అంశాలపై నిర్లక్ష్యంగా నాన్చివేత ధోరణి అవలంభిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తపస్ భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా టి.నర్సింలు, ఎం. వెంకటస్వామి, బి. చక్రవరి, కె. రవీందర్, ఎస్. రాజేశ్వర్, ఆర్. సుజాత, డి. సుమలత, వి. జ్ఞానేశ్వర్, ఎన్. నరేందర్‌గౌడ్, ఎం. సంతోష్, బి. సిద్ధిరాములు, రఘుషా పూజారి, ఎం. కనకారెడ్డి, వై. మాధవి, కార్యవర్గ సభ్యులుగా బి. సురేష్, వి.రవిబాబు, బి. సురేందర్, జి. రవి, కోశాధికారిగా యు. ఉమామహేశ్వర్, మెదక్ డివిజన్ కార్యదర్శిగా ఎం. రాజు, నర్సాపూర్ డివిజన్ కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డి, తూప్రాన్ కార్యదర్శిగా ప్రభాకర్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యర్గంతో పాటు అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వారిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుభాషి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్‌లతో పాటు ఆయా మండలాల బాధ్యులు, మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నవాత్ సురేష్

ఎంపీ అరవింద్‌కు వినతిపత్రం అందజేత

మెదక్ పర్యటనలో ఉన్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు తపస్ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, రాష్ట్ర, జిల్లా బాధ్యులు భాస్కర్, రామారావు, మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాజు, రఘుషా, సురేష, వెంకట్‌రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కండి : కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, జనవరి 7, ప్రభాతవార్త: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సిఎస్ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల యాజమన్యాలు కంపెనీస్ యాక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాల్లో వచ్చిన ప్రాపిట్, సిఎస్ఆర్ క్రింద జిల్లాలో జిల్లా బయట, రాష్ట్రంలో, రాష్ట్రం బయట వెచ్చించిన నిధులకు సంబంధించి సరియైన సమాచారం సంతకంతో కూడిన కాపీలను ఇవ్వాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ప్రక్కన అదనపు కలెక్టర్లు

టర్న్ ఓవర్ ప్రాఫిట్‌లో రెండు శాతం సిఎస్ఆర్ కింద నిధులను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలన్నారు. కంపెనీ యాక్ట్, సిఆర్ఎస్ఆర్ గైడ్లైన్స్ విధిగా పాటించాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ కుమార్, సిపిఓ మహోహర్ పాల్గొన్నారు.

ఈ నెల 15 నుండి కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, జనవరి 7, ప్రభాతవార్త: జిల్లాలో ఈనెల 15 నుండి కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో వ్యవసాయ, మార్క్ఫెడ్, మార్కెటింగ్, సహకార, తదితర శాఖల అధికారులతో కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లాలో 90,658 ఎకరాలలో కంది పంట సాగైందని, సుమారు 54,394 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చే అవకాశమున్నట్లు అంచనా ఉందన్నారు. జిల్లాలో (11) కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ మేరకు ఆయా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ కంగ్గి, సదాశివపేట, న్యాల్కల్ మార్కెట్ కమిటీలలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మనూర్, సిర్గాపూర్, కొండాపూర్, జహీరాబాద్, కోహిర్, న్యాల్కల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో,

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మాక్స్ (వరం) ద్వారా రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం కందులు క్వింటాలుకు 6,600 రూపాయల మద్దతు ధర ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మార్క్ఫెడ్ అధికారి శ్రీదేవి, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, జిల్లా సహకార అధికారి తుమ్మ ప్రసాద్, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజర్ బజార్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువత కోసం క్రీడలకు తోడ్పాటు అందిస్తా :ఎంపి

మిరుదొడ్డి, జనవరి 7, ప్రభాతవార్త : నియోజకవర్గంలోని యువత కోసం క్రీడలకు తోడ్పాటు అందిస్తానని మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మిరుదొడ్డిలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి కెపిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను అయన ప్రారంభించారు. అనంతరం సాయిబాలాజీ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి ఎక్కువవుతుందని..ప్రతి ఒక్కరూ వ్యాయామము, క్రీడల పట్ల మక్కువ చూపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు, యువతకు క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. యువజన సంఘాలు క్రీడ పోటీలు నిర్వహించడానికి ముందుకు రావాలన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 12 ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశానని మరిన్ని ఏర్పాటు చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓపెన్ జిమ్‌లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపిని టోర్నమెంటు నిర్వహకులు, బిఆర్ఎస్ యువత విభాగం ఎంపిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గజ్జల సాయిలు, రంగనమైన రాములు, సుతారి నర్సింహులు, సత్యనారాయణ, భాస్కరాచారి, తోట అంజిరెడ్డి, గొల్ల విజయ్, చార్వాక కుమార్, తుమ్మల బాలరాజు, కాలేరు శ్రీనివాస్, పన్యాల వెంకటరెడ్డి, కిష్టయ్య, పంజాల శ్రీనివాస్‌గౌడ్, గొట్టం రాధాకృష్ణ, సిద్ది భూపతిగౌడ్, ధర్మారం బాబు, నంట బాపురెడ్డి పాల్గొన్నారు.

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అంచెలంచెలుగా అభివృద్ధి

-రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 7 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అంచెలంచెలుగా అన్ని హంగులతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్‌లో మోడల్ బస్ బే కోసం రూ.2.56 కోట్లు, ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణానికి రూ.3.81 కోట్ల నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుల కృషితో మంజూరైనట్లు తెలిపారు. ప్రజ్

మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి

దుబ్బాక, జనవరి 7, ప్రభాత వార్త: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్నట్లు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో ప్రజలకు కంటి పరీక్షలు చేయించి, కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి కోరారు. శనివారం దుబ్బాక మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కొత్త పుష్పలత అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిద్దిపేట డిప్యూటి మెడికల్ అధికారి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం పంచాయతీ రాజ్ హైకోర్టు స్టాండిగ్ కౌన్సిల్‌కు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రామవరం చంద్రశేఖర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల మండల పరిషత్ సభ్యులు హర్షం వ్యక్త చేశారు. చంద్రశేఖర్ రెడ్డితో పాటు తన భార్య తిమ్మాపూర్ ఎంపిటిసి రామవరం మాధవిలను శాలువతో సన్మానించారు. వైస్ ఎంపిపి ఆస్క రవి, వైద్యాధికారులు డాక్టర్లు భార్గవి, హిమబింధు, సిందుజాలు, ఎంపిడిఓ భాస్కర శర్మ, ఎంపిఓ నరేందర్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ రాజిరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

ఆలయంలోశ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు తరిలి వెళ్లిన టిబేస్ నాయకులు



టి బేస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు తరిలి వెళ్లిన టి బేస్ నాయకులు

నర్సాపూర్, జనవరి 7 , ప్రభాతవార్త: తెలంగాణా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరువు లోని జిఎంఆర్ గార్డెన్‌లో టి బేస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఈఉత్సవాలకు నర్సాపూర్ నుండి టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు సేవారత్న అవార్డు గ్రహీత రమేశ్‌నాయక్ అధ్వర్యంలో బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం నాయకులు పటాన్‌చెరువు లోని జిఎంఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న టి బేస్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు బారీగా తరిలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు సేవారత్న అవార్డు గ్రహీత రమేశ్‌నాయక్ తో పాటు టి బేస్ జిల్లా అధ్యక్షులు రాంచందర్‌నాయక్, నాయకులు గణేశ్, శ్రీనివాస్ తదితరుల్లు ఉన్నారు.

ఎస్టీయు కాలమాని ఆవిష్కరణ

చిన్నశంకరంపేట,జనవరి 7, ప్రభాతవార్త: ఎస్టీయు నూతన సంవత్సర కాలమానిని మండల విద్యావనరుల కేంద్రం ముందు తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, మండల విద్యాదికారి యాదగిరి చేతుల మిదుగా శనివారం ఆవిష్కరించారు. తహసీల్దార్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఎస్టీయు ప్రచురిస్తున్న క్యాలెండర్ ఉద్యోగ,ఉపాధ్యాయులకు చాల ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోదన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్రె పోచయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రణిత్ కుమార్, మండల అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్, జిల్లా కార్యదర్శి జహిరుద్దిన్, జిల్లా బాధ్యులు చంద్రం, నాగరాజు, రాములు, శ్రీనివాస్, భాస్కర్, జబ్బర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి తరలివెళ్లిన బిజెపి నాయకులు

రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మెదక్ నియోజకవర్గం పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం కార్యక్రమానికి రామాయంపేట నుండి బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. శనివారం నాడు మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పాలక్, నిజామాబాద్ ఎంపీ, ధర్మపురి అరవింద్ రావడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకత్వం, పోలింగ్ బూత్ అధ్యక్షులను, కార్యకర్తలను ఉద్దేశించి సూచనలు చేసిందన్నారు. మెదక్ నియోజికవర్గంలో బిజెపి జెండా ఎగరవేసే దిశగా పనిచేయాలని, 2023లో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీ అని పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపినట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అవినితీ పాలన అంతం చేసి, ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఎండగడుతూ బిజెపిని ప్రజల్లోకి తీసుకెల్తూ, నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్ళాలని ఈ సందర్భంగా తెలపటం జరిగిందన్నారు.

మెదక్‌లో జరిగే సమావేశానికి తరలి వెళ్తున్న బిజెపి నాయకులు

మన ఊరు మన బడితో మారనున్న ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు

కొహేడ, జనవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దశల వారిగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టిందని సర్పంచ్ పెర్యాల నవ్య, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావులు అన్నారు. కొహేడ మండల కేంద్రంలో శనివారం వారు మన ఊరు మన బడి పథకం కింద మూడు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్,కిచెన్ షెడ్లు, టాయిలెట్స్ బ్లాక్‌లను ఈ జీఎస్ నిధుల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.51, 60,000, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.39,90,000,ఎన్టీఆర్ కాలనీలో మండల పరిషత్ ప్రాథమికలకు రూ. 30,40,000 పనులను ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తుందన్నారు. మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, వార్డు సభ్యులు, కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, నాయకులు దొమ్మాట జగన్‌రెడ్డి, యాదా అశోక్, తిప్పారపు నాగరాజు, గడ్డం రాజవ్వ, పొన్నాల కవిత, వెల్పుల వెంకటస్వా మి, ముంజ సంపత్, బబ్బురు శ్రీనివాస్, సుధాకర్, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, కిషన్, సంజీవ్, వెంకటస్వామి, సిద్దార్థ, మల్లేష్, రంగనాయకసాగర్, భాస్కర్, కిష్టరెడ్డి, రఫిక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ సురగోని చంద్రకళ రవిగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్‌లో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాసర్ల దుర్గారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ లింగం, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ బిక్షపతి, పిఆర్ డీఈ వేణుగోపాల్, సూపర్‌వైజర్ బ్రహ్మం, నాయకులు వెంకటరెడ్డి, కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన

జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ

చిన్నకోడూరు, జనవరి 7, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు.మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో శనివారం విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకొని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కాముని శ్రీనివాస్, ములకల కనకరాజు, సదానందంగౌడ్, కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, విజయలక్ష్మీ, సంతోషి విక్రమాదిత్య, చంద్రకళరవిగౌడ్, దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు. కాగా మండల పరిధిలోని చంద్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమె తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం రంగనాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ : శోభరాఘురామ్

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల కిట్లను శనివారం 42వ వార్డులో బీపీ, షుగర్ దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు కౌన్సిరల్ కాటం శోభరఘురామ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అందరూ అరోగ్యంగా ఉండాలనే తపనతో నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులను పంపిణీ చేస్తుందన్నారు. మూడు పూటల మందులు వేసుకోవడానికి పాచ్‌లు ఉన్నటువంటి బ్యాగులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులను సద్వినియోగం చేసుకొని ప్రజలు అరోగ్యంగా జీవించాలన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మి, అశ కార్యకర్త అనురాధ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కనకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్ధన్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ కార్యాలయంలోని ఏఓ రెహమాన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని నిబంధనలు పెట్టి తీవ్ర నిరసకు గురి చేసిందన్నారు. నాలుగు ఈవెంట్స్‌లో రన్నింగ్‌తో పాటు రెండింట్లో అర్హత సాధించిన అభ్యర్థులను మెయిన్స్ పరీక్ష రాయడానికి అనుమతి ఇవ్వాలన్నారు.ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల ప్రభుత్వం రిక్రూట్మెంట్ బోర్డు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయకుంటే త్వరలోనే అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో అయా సంఘాల నాయకులు సంగెం మధు, మిట్టపల్లి సుధాకర్, బాణోత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆపరేటర్ల ధర్నా

నర్సాపూర్, జనవరి 7 .ప్రభాతవార్త:

నర్సాపూర్ విధ్యుత్ సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న గ్రామాల విధ్యుత్ సబ్ స్టేషన్‌లో పని చేస్తున్న ఆపరేటర్ల పై వేధింపులు ఆపాలని టిఎస్‌యుఈఈయు, సిఐటియు అధ్వర్యంలో శనివారం నర్సాపూర్‌లోని విదధ్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆపరేటర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేటర్‌లు మాట్లాడుతూ నర్సాపూర్ పరిధిలోని విధ్యుత్ సబ్ స్టేషన్‌లలో పని చేస్తున్న ఆపరేటర్ల పై ఏఇ వేధింపులు రోజురోజుకు ఎక్కువైతున్నాయనిమండిపడ్డారు. ఈ మేరకు పనిబారం అవుతున్నందున 4 వ ఆపరేటర్‌ను నియమించాలని, అదనపు పని బారాన్ని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనిబారం, వేధింపులు ఆపకుంటే టిఎస్‌యుఈఈయు, సిఐటియు అధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకో లు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, టిఎస్‌యుఈఈయు, సిఐటియు నాయకులు సురేశ్, శ్రీను దశరథ, మల్లేష్, రాములు, నాగరాజు, తిరుపతి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

విధ్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆపరేటర్లు తదితరులు

పాఠశాలను సందర్శించి, సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఈఓ రమేష్

మన ఊరు- మన బడి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

డిఈవో రమేష్ కుమార్

రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త: రామాయంపేట బాలికల ప్రాథమిక పాఠశాల డిఈఓ రమేష్ కుమార్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 313 స్కూల్‌లను మోడల్ స్కూల్ లాగా తీర్చిదిద్దడం జరుగుతుందని, వీలైనంత తొందరగా ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన మెరుగు కోసం బోధన ఉపకరణాల తయారీ, వాటిని ఆధారం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మండల లెవల్లో, జిల్లా లెవల్లో మేళాలు నిర్వహించడం జరగిందని డిఈవో రమేష్ కుమార్ పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించడం కోసం ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక తరగ తులను నిర్వహించి విద్యార్థులకు చదివించడం జరుగుతుందని, సాయంకాలం వేళలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని డిఈవో రమేష్ కుమార్ పేర్కొన్నారు.

తండాలలో తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు

తండాలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

రామాయంపేట, జనవరి 7, ప్రభాతవార్త: మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని పలు తాండాలలో జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ రామ్‌రెడ్డి, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంటన సిఐ రజిత, రామయంపేట్ ఎస్‌హెచ్‌ఓ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో తండాలలో గుడుంబా తయారీ, గంజాయి లాంటి మత్తు పదార్థాలు లభించలేదని ఆయన తెలిపారు. గుడుంబా తయారీ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిల్వ ఉంచుకోవద్దని, ఉంటే కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. తండాలలో గుడుంబా తయారీ మానేసిన వ్యక్తికి మళ్లీ అటువైపు వెళ్లకుండా గిరిజనులకు అవగాహన కల్పిస్తునామని సిఐ రాంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సద్ధార్థ తోపాటు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ విశ్వనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఇంగ్లీష్ పోటీల నిర్వహణ

మర్కుక్, జనవరి 7 (ప్రభాతవార్త):

మండలకేంద్రం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎల్టా ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ పోటీలు నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్‌లో మొదటి బహుమతి ఎం.భానుప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్, ద్వితీయ బహుమతి బి.అఖిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్, స్పెల్ విజట్ పోటీలో మొదటి బహుమతి బి.నాగచైతన్యరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి, ద్వితీయ బహుమతి ఎం.నేహా కెజిబివి మర్కుక్‌లు విజేతలుగా గెలుపొందారు. వీరికి ప్రశంసాపత్రంతో పాటు మెమెంటో, డిక్షనరీ, గ్రామర్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ ఆర్.శ్రీనివాస్‌రావు, బహుమతుల దాత గజ్వేల్ జ్ఞాన సరస్వతి జూనియర్ కళాశాల యాజమాన్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి, నోడల్ అధికారి సుగుణాకర్, కో-కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయులు రమణారావు, షరీఫ్, సుభాష్, చందర్, రామకృష్ణారెడ్డి, నాగదేవత, నార హరిప్రసాద్, పద్మారెడ్డి, నాగేశ్వర్‌రావు, విద్యాధర్‌రెడ్డి, వందన, లావణ్య, బ్రమరాంభ, సిద్ధయ్య, వెంకటేశ్వర్లు, సిఆర్‌పి నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

మర్కుక్, జనవరి 7 (ప్రభాతవార్త):

జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మర్కుక్‌లో శనివారం 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు బడిలోనే ఉండాలని ఇంటింటికి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందిస్తున్నట్లు మర్కుక్ పాఠశాల సిఆర్‌పి లచ్చిరామ్ నాయక్ అన్నారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం 19 సంవత్సరాలలోపు పిల్లలు విద్యాసంస్థల్లోనే ఉండాలని తెలిపారు. గ్రామాల్లో బడీడు పిల్లలు బడి బయట ఉంటే బడిలో చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

క్రీడా మైదానాలు త్వరితగతిన పూర్తి చేయండి

డిప్యూటి సీఈవో అధికారులకు ఆదేశాలు

అల్లాదుర్గం ఎంపీపీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేస్తున్న డిప్యూటి సీఈవో సుభాషిని

అల్లాదుర్గం, జనవరి 7, ప్రభాతవార్త: గ్రామీణ క్రీడారులు క్రీడా మైదానాన్ని మంజూరు చేసిందని వెంటనే అన్ని గ్రామాలలో క్రీడా మైదానాలు వారంలోపు పూర్తి చేయాలని డిప్యూటీ సీఈఓ సుభాషిని సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బృహత్ పల్లె ప్రకృతి వనాలు త్వరగా పూర్తి చేయాలి అలాగే అన్ని గ్రామాలలో క్రీడామైదానాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గ్రామంలో నర్సరీలను ఎంపీడీవో పర్యవేక్షణ చేయాలని ఆమె సూచించారు. అనంతరం కాయిదంపల్ల గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని అలాగే ఆపోజిపల్లిలో నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఏపీఓ నవాజ్, సూపరింటెండ్ శంకర్, ఎంపీఓ ఎస్‌కె సయ్యద్, జూనియర్ అసిస్టెంట్ సజ్జాద్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నర్సాపూర్, జనవరి 7 .ప్రభాతవార్త:

నర్సాపూర్ పట్టణ సమీపంలోని హైద్రాబాద్‌కు వెళ్ళే మార్గంలో పందివాగు వద్ద నీటి గుంటలో గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలను ఎస్ఐ గంగరాజు వెల్లడించారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నర్సాపూర్ పందివాగు దగ్గర నీటి గుంటలో గుర్తు తెలియని శవం లభ్యమై ట్లు తెలిపారు.మృతుడు సుమారు 20 సంవత్సరాల వయస్సు నుండి 30 సంవత్సరాల వయసు లోపు ఉంటుందని చెప్పారు. మృతుడి ఆకారం చామనచాయ రంగు, గుండ్రటి ముఖం, ఒంటిపై పసుపు రంగు చొక్కా, జీన్స్ ప్యాంటు, నడుముకు నలుపు రంగు బెల్టు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉంటాడని తెలిపారు. ప్రస్తుతం మృ తదేహం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీ గదిలో ఉంచినట్లు ఆయన చెప్పారు. ఈవిషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

దుకాణాల కేటాయింపు సక్రమంగా జరపాలి

-టిపిసిసి సభ్యులు వై నరోత్తం డిమాండ్

విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు నరోత్తం

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించి ప్రారంభోత్సవం చేసిన ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో దుకాణాల కేటాయింపు సరైన పద్ధతితో నిర్వహించాలని టిపిసిసి సభ్యులు వై నరోత్తం డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ మున్సిపల్ శాఖ అధికారులు దుకాణాల వేలంకు జారీ చేసిన నోటిఫికేషన్ దుకాణాల అద్దెల నిర్ణయం సక్రమంగా లేదని ఆరోపించారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల విస్తీర్ణంలో తేడాలు ఉన్నా, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లోని దుకాణాలకు హరేక్ మాల్ అన్నట్లుగా అన్నింటికి ఒకే అద్దెను నిర్ణయించడం సరికాదని సూచించారు. దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు పాటించకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. నాయిబ్రాహ్మణులకు రజకులకు ధరావత్తు సొమ్ము 50వేల రూపాయలుగా నిర్ణయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంప్లెక్స్‌లో 67 దుకాణాలు ఉండగా కేవలం 53 దుకాణాలకే వేలం వేయడం ఏమిటని ప్రశ్నించారు. దుకాణాల వేలంలో అన్యాయం, అక్రమాలు చోటు చేసుకున్నాయని, అందుకు వేలం పాటను రద్దు చేసి అద్దెలు సక్రమంగా నిర్ణయించిన తరువాత అన్ని దుకాణాలకు వేలం వేయాలని హితువు పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య

కంటి వెలుగు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వినోద్

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

డాక్టర్ వినోద్ బాబ్జీ

బెజ్జంకి, జనవరి 7, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మండల వైద్యాధికారి వినోద్ బాబ్జీ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు ప్రాముఖ పాత్ర పోషించాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునేలా ప్రజాప్రతినిధులు ప్రజలను ప్రోత్సహించాలనా న్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఇతరులకు అదర్శంగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు రాజయ్య, ఎంపిడిఓ దమ్మని రాము, యునాని వైద్యాధికారి నజీం ఉన్నీస, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్‌లను మరింత పటిష్టం చేస్తాం

ఇంటర్నేషనల్ క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్

నియామకం పత్రాన్ని అందుకుంటున్న గంప శ్రీనివాస్

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా 2 వేల క్లబ్‌లు తెలంగాణ, ఎపి, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర ప్రాంతాలతో పాటు విదేశాల్లో సైతం సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులుగా నియమితులైన గంప శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట పట్టణానికి చెందిన వాసవీక్లబ్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్‌ను 2023కు గానూ వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవీక్లబ్‌ల ద్వారా ప్రతి యేటా రూ.40 కోట్ల సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ పరిధిలో ఉన్న క్లబ్ అభివృద్ధికి సేవ కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పేదలకు సేవ చేయడమే వాసవీక్లబ్‌ల లక్ష్యమన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన పాలకుర్తి గాయత్రి, పూర్వ అధ్యక్షులు యాద నాగేశ్వరరావు, కార్యదర్శి ఇరుకల్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కాగా గంప శ్రీనివాస్ నియామకం పట్ల సిద్దిపేట వాసవీక్లబ్ నాయకులు మాంకాల నవీన్‌కుమార్, యాద శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి, పుల్లూరు శివకుమార్, శ్రీనివాస్, తడకమడ్ల శంకరయ్య, పుల్లూరి శ్రీనివాస్, చింత ప్రసాద్, చకిలం రవీందర్, మద్ది వేణు, మరియాల వీరేశం, శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి అర్థిక సహాయం

తొగుట, జనవరి 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో రామవ్వ ఇటీవల మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అదేశాల మేరకు పార్టీ నాయకులు శనివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం, అర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విభీషణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లం, ఉప్పరి శ్రీను, కళ్యాణ్‌దాస్, కరుణాకర్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన మూలమలుపు

ప్రమాదకరంగా మారిన మూలమలుపుల రోడ్డు దృశ్యం

బెజ్జంకి, జనవరి 7, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం మదిర గ్రామం రాంసాగర్ గ్రామం నుంచి మండల కేంద్రానికి అనుసంధానంగా ఉన్న రోడ్డు పై మూల మలుపులు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణీకులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూ ల మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకుండా రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు ఎపుగా పెరగడంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణీకులు, గ్రామస్తులు వాపోతున్నారు ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కోరుతున్నారు.

నేటి నుంచి కాళిక మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

వెల్దుర్తి, జనవరి7 ప్రభాతవార్త: మన్నెవారి జలాల్‌పూర్‌లో విఠల్ స్వామి ఆధ్వర్యంలో కాళికా మాత ఆలయంలో ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని కాళీక మాత సేవా ట్రస్టు సభ్యులు తెలిపారు. మన్నెవారి జలాల్‌పూర్ కాళిక మాత దేవాలయం నుండి జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీ వైష్ణవి మాత దేవాలయం వరకు 2,300 కిలోమీటర్లు సాష్టాంగ ప్రణయ యాత్ర పూర్తి చేసి ఒక సంవత్సరం అయిన సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విఠల్ స్వామి, సత్యనారాయణ, జ్ఞానానంద్ స్వామిజీలు తెలిపారు. త్వరలో 13 అడుగుల కాళీక మాత విగ్రహం ప్రతిష్టించబడుతుందని వారన్నారు. 8వ తేదీ ఆదివారం గణపతి పూజ, గో పూజ, కుంకుమార్చన, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. 9వ తేదీన మెడిటేషన్, సత్వంగం అనంతరం అన్నదాన కార్యక్రమం, రాత్రికి భజన కార్యక్రమం జరుగుతుందన్నారు. 10వ తేదీన సన్మానాలు, గురువు పాదపూజ, అన్నదాన కార్యక్రమం, సత్వంగం, భజన కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొననున్నారని వివరించారు.

ఎఫ్ఎంసీ నీటి వడబోత (శుద్ధి) ప్లాంటు ఏర్పాటు

వ్యవసాయ సమాజాలను మరింత సుస్థిరత్వం చేయాలనే తన నిబద్ధతలో భాగంగా ఎఫ్ఎంసీ కార్పొరేషన్ భారతదేశ రాష్ట్రమైన తెలంగాణలోకి హనుమకొండ జిల్లాలోని రామనగర్‌లో ఒక కొత్త నీటి వడబోత శుద్ధి ప్లాంటును నెలకొల్పుతున్నట్లుగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఎఫ్ఎంసీ ఇండియా అధ్యక్షుడు రవి అన్నవరపు మాట్లాడుతూ ప్రాజెక్టు సమర్థ్ అనేది భారతీయ రైతులు మెరుగైన జీవన ప్రమాణాలతో వారి కుటుంబాలు సుస్థిరత్వంగా జీవించడం పట్ల తన నిబద్ధత వ్యక్తీకరణగా ఉందన్నారు.

సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్‌ను సందర్శిస్తున్న విద్యార్థులు

విద్యార్థులు ప్రకృతిని, టెక్నాలజీనీ సమానంగా ఉపయోగించుకోవాలి : మాజీ కౌన్సిలర్

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : విద్యార్థులు ప్రకృతిని, టెక్నాలజీనీ సమానంగా ఉపయోగించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పిల్లలు మంచి అరోగ్యకరమైన కూరగాయల్ని ఎక్కడ కొనాలి ఎలా కొనాలి అనే ఫీల్డ్ అవగాహనలో భాగంగా శనివారం అధ్యా స్కూల్ విద్యార్థులు జిల్లా కేంద్రంలోని వెజ్-నాన్ వెస్ సమీకృత మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి వాతావరణంలో కూరగాయల్ని కొనుగోలు చేయాలో మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ కూరగాయల్ని కొనే సమయంలో 3 ఫీట్ల ఎత్తులో ఉన్న కూరగాయలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఈగలు, దోమలు వాలిన కూరగాయల్ని కొనరాదని నాణ్యమైన అరోగ్యవంతమైన కూరగాయలు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రోడ్లపైన దుమ్ము, ధూళిలో అమ్మె కొనుగోలు చేయడం వలన అరోగ్యానికి నష్టం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ వినియోగం వలన అరోగ్యానికి ఇబ్బందులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యా స్కూల్ చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ మాధవిలత, అకాడమిక్ కో-అర్డినేటర్ కిరణ్‌కుమార్, రామకృష్ణ, భరత్, నసీరుద్దీన్, ప్రతిభలక్ష్మి, రమ్య, ఉమామహేశ్వరీ, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ మైదానంలో అడిటోరియం నిర్మిస్తే

ఆమరణ నిరాహార దీక్ష చేస్తా : అత్తు

హై స్కూల్ మైదానంలో అడిటోరియం నిర్మించొద్దని వినత పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే క్రీడా మైదానాలు లేక విద్యార్థులు అటలు అడలేకపోతున్నారని ఉన్న క్రీడా మైదానంలో అడిటోరియం నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తానని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట పట్టణంలోని మెదక్ రోడ్డులో గల హైస్కూల్ మైదానంలో అడిటోరియం నిర్మించొద్దంటూ శనివారం పూర్వ విద్యార్థులతో కలిసి అయన పాఠశాలలో వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కలెక్టరేట్‌ను పట్టణానికి 8 కిలో మీటర్ల దూరంలో నిర్మించి ప్రజలకు అంతగా అవసరం లేని అడిటోరియాన్ని విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగ పడే క్రీడ మైదానంలో నిర్మించడానికి చర్యలు చేపట్టడం సరికాదన్నారు. విద్యార్థులకు అటలు అడుకునేందుకే మైదానం సరిపోవడం లేదన్నారు. పట్టణంలో అడిటోరియం నిర్మించదలుచుకుంటే ఎక్కడైనా స్థలం కొనుగోలు చేసి నిర్మించేలా తప్ప పిల్లలకు ఉపయోగపడే క్రీడ మైదానంలో మాత్రం నిర్మించడం సరికాదన్నారు. హై స్కూల్ మైదానంలో నిర్మించ తలపెట్టిన అడిటోరియం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్క సతీష్‌గౌడ్, ఫయాజ్, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ఆకట్టుకున్న సిద్దిపేట కళాకారులు

కళాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం అధ్వర్యంలో నిర్వహించిన కళ ప్రదర్శనలలో సిద్దిపేట కళాకారులు అలరించారు. కళ వైభవంలో సిద్దిపేటకు చెందిన శ్రీ భవాని క్లాసికల్ డాన్స్ అకాడమీ జి.భవాని విజయ్ శిష్య బృందం 31 మంది విద్యార్థులు అద్భుతమైన కళ ప్రదర్శన చేసి అలరించారు. వినాయక కౌతమ్ పుష్పాంజలి, ఘననాయక దశావతారాలు, ముద్దుగారే యశోద, శివ స్తుతి, పేరిణి నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళ కారుల ప్రదర్శనలు అనందించి నృత్య కళాకారులను దేవాలయం ఈవో సర్టిఫికెట్స్, స్వామి వారి ప్రసాదం ఇచ్చి అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోల్, జనవరి 7, ప్రభాతవార్త : రాయపోల్ ఎంపీటీసీ రాంపల్లి యాదమ్మ మృతి చెందడం చాలా బాధకరమని దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్ రావు అన్నారు. రాయపోల్ ఎంపీటీసీ యాదమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని సంతాపం వ్యక్తం చేశారు. ఆనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్‌ను పరామర్శించారు. ఆనంతరం అంకిరెడ్డిపల్లిలో ఇటీవల మృతి చెందిన పలుపునూరి బుచ్చిరెడ్డి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదర్చారు. ఆనంతరం కొత్తపల్లి గ్రామంలో ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న చుంచనకోట రాజాగౌడ్‌ని పరామ ర్శించారు. ఎమ్మెల్యే వెంట బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు రాజాగౌడ్, ఎస్సీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రాంచంద్రం, నాయకులు నీల స్వామి, బిజెవైఎం మండల అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చుంచనకోట క్రిష్ణగౌడ్, నరేష్‌గౌడ్, రాజుగౌడ్, వెంకట్‌గౌడ్, సుఖేందర్‌రెడ్డి, సంతోష్, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: జహీరాబాద్ 132 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని సూచించారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు అధికారులకు సహకరించాలని వినతి చేశారు.

టీఎల్ఎం మేళాను ప్రారంభిస్తున్న దృశ్యం

బోధన ఉపకరణాలతో విద్యను సులువుగా నేర్చుకుంటారు

-మండల విద్యాధికారి నీలకంఠం, జెడ్పీటీసీ మేఘమాల

కొల్చారం, జనవరి7 ప్రభాతవార్త: బోధన ఉపకరణాల వల్ల అనుభవాన్ని ప్రత్యక్షంగా చూస్తూ విద్యార్థులు విద్యను సులువుగా నేర్చుకుంటారని కొల్చారం మండల విద్యాధికారి నీలకంఠం, జెడ్పీటీసీ మేఘమాల, సర్పంచి కరెంటు ఉమా రాజాగౌడ్‌లు అన్నారు. శనివారం కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టీఎల్ఎం మేళాను ఏర్పాటు చేశారు. కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టీచింగ్ లర్నింగ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, మండల విద్యాధికారి నీలకంఠం, స్థానిక సర్పంచి ఉమా రాజాగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ప్రదర్శించిన ఎక్స్‌బిట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని 32 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత పాఠశాల నుండి మొత్తం 510 ఎక్స్‌బిట్స్‌ను టీఎల్ఎం మేళాలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నీలకంఠం మాట్లాడుతూ 1, 2, 3, 4, 5వ తరగతుల తెలుగు, సైన్స్, ఇంగ్లీష్ పాఠ్యాంశాలకు సంబంధించి ఎక్స్‌బిట్స్‌ను ప్రదర్శించినట్లు తెలిపారు. విద్యార్థులకు బోధన ఉపకరణాల వల్ల పాఠ్యాంశాలు సులువుగా అర్థం అవుతాయని అన్నారు. అనంతరం జెడ్పీటీసీ మేఘమాల మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యా బోధన పటిష్టతకు టీఎల్ఎం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఎంపీడీవో ప్రవీణ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూమి లేని కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు

కొల్చారం, జనవరి7 ప్రభాతవార్త: భూమి లేని కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దర్జి రాజు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రైతుబంధు వర్తింపజేయాలన్నారు. భూమి లేని కౌలు రైతులను ప్రభుత్వం వెంటను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూమి లేని వారి ఓట్లు పనిచేయవా అని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలను ఆదుకోవాలన్నారు.

మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా లింగం



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

కొల్చారం, జనవరి7 ప్రభాతవార్త: కొల్చారం మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎనగండ్ల గ్రామానికి చెందిన మంగలి లింగంను నియామకమయ్యారు. శనివారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో జరిగిన బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశంలో ఈ మేరకు నియమించారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఘనపూర్ గ్రామానికి చెందిన పెద్దన్నగారి మధుగౌడ్‌ను నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల ఓబీసీ మార్చ అధ్యక్షులు బసన్నగారి నాగరాజు గౌడ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు హరీష్, బూత్ అధ్యక్షులు కోరంపల్లి సురేష్, కోనాపూర్ రవి, రంగంపేట గిరి, ఘనపూర్ మహేష్, నాయకులు భూమాగౌడ్, వెంకటేశం, కొమురయ్య తదితరులు ఉన్నారు.

ఆసుత్రికి తరలిస్తుండగా యువకుడి మృతి

కొల్చారం, జనవరి7 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఓ యువకునికి తీవ్ర గాయాలైన ఘటన కొల్చారం గ్రామ శివారులో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై లోతువాగు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. కొల్చారంకు చెందిన చాకలి మల్లేశం బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కూకట్‌పల్లిలో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్వగ్రామానికి అంత్యక్రియలకు హాజరైన శనివారం తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బీవీఆర్ఐటీ బస్సు ఢీకొనడంతో కాలు విరిగిపోవడంతో 108లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం సూరారంలోని నారాయణ హృదయాల్ ఆసుపత్రికి తరలిస్తుండా మార్గ మధ్యంలో మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

బిసి సేవారత్న రాష్ట్ర అవార్డు గ్రహీతకు సన్మానం

జగదేవ్‌పూర్, జనవరి 7 (ప్రభాతవార్త): జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన జర్నలిస్టు రాగుల బలరాముడిరాజ్‌కు ఇటీవల హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో బిసి సేవారత్న రాష్ట్ర అవార్డు రావడంతో శనివారం జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, తెరాస సీనియర్ నాయకులు తీగుల్‌నర్సాపూర్ సర్పంచ్ రజితరమేష్‌లు బలరాంను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా తన సేవలను మండలంలో కొనసాగిస్తూనే సమాజ సేవలో ముందుంటూ ముదిరాజ్‌ల ఐక్యతకు కృషి చేస్తున్న వ్యక్తికి ఈ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు.

పిల్లలలో ఆంగ్లంపై మక్కువ పెంచండి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్, జనవరి7, ప్రభాతవార్త : పిల్లలలో ఆంగ్లంపై మక్కువ పెంచాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం రోజున పట్టణంలోని బాలుర పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్స్ అసోసియోషన్ తెలంగాణ, ఎస్సి ఈఆర్టీ స్టేట్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల ప్రతిభ పరీక్షలు సెల్ఫ్ విజార్డ్ స్టోరీ టెల్లింగ్ అంశాల్లో పట్టణంలోని మోడల్, కెజిబివి పాఠశాలల్లో 8,9వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పిల్లలలో ఆంగ్లంపై మక్కువ పెంచే విదంగా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్, ఎల్టా జిల్లా అధ్యక్షుడు పంజా రాజమల్లు, ఉపాధ్యాయులు కృష్ణ, అనిత, వీరారెడ్డి, భాస్కర్, సుభాష్ పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

-ఏఐపిఎస్‌యు జిల్లా కన్వీనర్ ఒగ్గు రమేష్

గజ్వేల్, జనవరి 7 (ప్రభాతవార్త): ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐటిఎస్‌యు జిల్లా కన్వీనర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ 1600 మీటర్ల రన్నింగ్ పాస్ అయిన అభ్యర్థులందరికీ పరీక్ష అవకా శాన్ని కల్పించాలని, మల్టీపుల్ ప్రశ్నలకు 7 మార్కులు కలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలుచేయాలని, ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పు ప్రశ్నలకు మార్కులు కలపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐపిఎస్‌యూ ఆధ్వర్యంలో బాధిత అభ్యర్థులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. ఏఐపిఎస్‌యు రాష్ట్ర నాయకులు కొండ ప్రశాంత్, జిల్లా నాయకులు రవికుమార్, గజ్వేల్ మండల నాయకులు శివ, శేఖర్, తలారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐపిఎస్‌యు నాయకులు

దుకాణాల్లో కొనసాగిస్తున్న అక్రమనూనె వ్యాపారం దృశ్యం

జోరుగా నకిలీనూనె దందా.. పట్టించుకోని ఫుడ్‌సేఫ్టీ అధికారులు

బిజెపి కిషాన్‌మోర్చా నాయకులు కవ్వ వేణు

హుస్నాబాద్, జనవరి7, ప్రభతవార్త

సంక్రాంతి పీడ దినాలుగా మనం అందరం చెప్పుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటాం ..కానీ మన కళ్ళెదుటనే నకిలీ నూనేలు విక్రయిస్తూ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నా చూసీ చూడనట్లుగా ఫుడ్‌సేఫ్టీ అధికారులు, కల్తీనిరోధక అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంపై బిజెపి కిషాన్‌సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి అధికారుల తీరుపై విరుచుకుపడుతూ ఈ అక్రమ వ్యాపార విషయంపై జిల్లా కల్లెక్టర్, జిల్లా పోలీస్‌శాఖ కమిషర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సదరు ఈ కల్తీ వ్యాపారులు బాహాటంగా నూనె ప్యాకెట్లను విక్రయిస్తున్నా ఇందుకు లక్షలాది సరుకును దిగుమతి చేసుకుని గోదాంలో నిల్వ చేసుకుంటున్నా ఇంతవరకు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవని ఎదో తూతూ మంత్రంగా అధికారులు దుకాణాలకు వచ్చి తనిఖీ చేసినట్లుగా వారి రికార్డులో చూపించుకుంటూ వారికి అందాల్సిన మామూళ్ళు అందుకుని వెళుతున్నారని కవ్వ వేణుగోపాల్‌రెడ్డి అంటున్నారు. వీరి అక్రమ నిర్వాకం వల్ల ఆదాయవనరులను లెక్కించే ఇన్‌కంటాక్సు శాఖ సైతం ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈ అక్రమ దందా నూనె వ్యాపారులపై చర్యలు చేపట్టేందుకు అధికారులు నడుంబిగించేలా చూసేందుకు జిల్లా కలెక్టరేట్, పోలీస్‌కమిషనరేట్ అధికారులు చర్యలు చేపట్టాలని కవ్వ వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని ప్రజల బాగోగుల కోసం మున్సిపాలిటీ అధికారులు సైతం దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ భగళాముఖి అమ్మవారి ఫ్లెక్సీ ఆవిష్కరణ

శివ్వంపేట, జనవరి7 ప్రభాతవార్త:

దేశంలోనే ఏ ప్రాంతంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ భగళాముఖి దేవాలయం (బాలాలయం) ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు భగళాముఖి దేవాలయం ప్రతిష్టించబడుతుంది. కృష్ణశిలలతో పాటు కృష్ణశిల పీఠంపై ప్రతిష్టించబడే మాతా విగ్రహం ఈ మూడు రోజుల మధ్యలో ప్రతిష్టాపన జరుగుతుందని శ్రీ భగళాముఖి ట్రస్టు సభ్యులు తెలిపారు. భగళాముఖి శక్తిపీఠం ప్రపంచలోనే మొట్ట మొదటి దేవాలయం కాబట్టి విగ్రహ ప్రతిష్ట యొక్క శుభా కార్యాలయాలకు ప్రతి

శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-హద్నూర్ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి

న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త: గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని హద్నూర్ సర్పంచ్ మాతంశెట్టి వీరమణి అన్నారు. శనివారం మండలంలోని హద్నూర్ గ్రామంలో పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ వీరమణి రాజ్‌కుమార్ ప్రారంభించారు. శిబిరానికి చేరుకున్న పశువులను పశువైద్యాధికారి అంజిక్యాం, జేఈఓ డప్పూర్ రాజయ్యలు పరిశీలించి, పశువుల పడుతున్న అవస్థలను రైతలను అడగితెలుసుకుని సోకిన వ్యాధుల నివారణకు గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా మందులను పంపిణి చేశారు. పశువులకు సోకుతున్న ముద్ద చర్మ వ్యాధి నివారణకు రైతులకు ఉచితంగా మందులను పంపిణి చేశారు. పశువులు ఆరోగ్యంగా ఉండేలా రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని డాక్టర్ అజింక్యా రైతులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

బ్యాటింగ్ చేస్తూ క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ దృశ్యం

ఝరాసంగం, జనవరి 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో మండల స్థాయి క్రికెట్ టొర్నిమెంట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ క్రీడాకారుల కేరింతల మధ్య బ్యాటింగ్ చేస్తూ టొర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. జావీద్, హుస్సేన్‌లు నిర్వాహకులుగా వ్యవహరిస్తున్న టోర్నమెంట్ విజేత జట్టుకు 50వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు 26వేల రూపాయలను అందచేయనున్నట్లు టోర్నీ నిర్వాహకులు పేర్కొన్నారు. 8 ఓవర్లతో కొనసాగే క్రికెట్ టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్‌ద సీరీస్‌గా నిలిచే క్రీడాకారుడికి, బెస్ట్ బౌలర్‌కు 1వేయి రూపాయలతో పాటు ఇరువురికి కప్పులను అందచేస్తామన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకునే అవకాశం టొర్నమెంట్‌ల ద్వార లభిస్తుందని, క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు సూచించారు.

విద్యార్థులకు మాస్కుల పంపిణీ

కంది, జనవరి 7, ప్రభాతవార్త: మండలంలోని బేగంపేట గ్రామంలోని మాలమహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నీరుడి వీరాస్వామి విద్యార్థులకు మాస్కులు పంపిణి చేశారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్‌వాడి విద్యార్థులకు మాస్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నీరుడి వీరాస్వామి మాట్లాడుతూ ప్రతి విద్యార్థులతో పాటు ప్రజలు సైతం మాస్కులు ధరించాలని సూచించారు. కరోనా విజృంభించకపోయిన ముందస్తు జాగ్రత్తగా మాస్కులు ధరిస్తే కరోనా తమ ధరి చేరే అవకాశం ఉండదని, అందుకు ప్రతి ఒక్కరు విధిగా మాస్కులు ధరించాలని వినతి చేశారు.

తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రం ఆగమైపోయింది

-బిజెపి నేతలు సంతోష్,సత్యనారాయణ

సమావేశానికి హాజరైన నాయకుల దృశ్యం

హుస్నాబాద్,జనవరి7,ప్రభాతవార్త

తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆగమైపోయిందని బిజెపి నేతలు సంతోష్,గుజ్జు సత్యనారాయణలు అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో బిజెపి బూత్ కమిటి మహా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,లక్ష్మారెడ్డి, వేణుగోపా ల్‌రావు, హు స్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబులు అధ్యక్షత వహించారు. ఈ వర్చ్యువల్ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం సురేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ నీళ్ళు,నిధులు,నియామకాల కోసం కొట్లాడి సాదించుకున్న రాష్ట్రం కేసీఆర్ కుటుంబ పాలనలో బందిఅయిందని,9ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, మోసపూరిత హామీలు,వాగ్ధానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని కూల్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలి

రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాదవానంద సరస్వతిస్వామి

నర్సాపూర్, జనవరి 7 .ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన తో భక్తిబావన కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతిస్వామి ఉద్బో దించారు. శనివారం నర్సాపూర్ సమీపంలోని శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మరకత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను నర్సాపూర్ యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఈబ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఈ ఆలయంలో శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మోత్సవాలను ప్రారంబించారు. ఈ సం దర్భంగా శ్రీ మాదవానంద సరస్వతిస్వామి మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మ ,నల్లపోచమ్మ ఆలయాలను నూతనంగా నిర్మించగా ఈ ఆలయ నిర్మాణాలు పూర్తయినందున త్వరలోనే ప్రారంబించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో పుర ప్రమఖులు, పట్టణ ప్రజలుఅందరు పాల్గొని సంతోషాలతోఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అదేవిదంగా శ్రీ మరకత మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలను కూడ ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి భక్తిభావంతో భగవంతుడిని ధ్యానించాలని ఆయన ఉద్బోదిం చారు. బ్రాహ్మణ సంఘం సభ్యులు హరిప్రసాద్‌శర్మ, మధుశ్రీశర్మ, ఆలయ ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎంపిటిసీ మాచునూరి మల్లేష్‌యాదవ్,మాజీ సర్పంచ్ హెచ్. వెంకటరమణారావు, దండుదశరథ, కిష్టయ్యయాదవ్, గోవర్ధన్‌రెడ్డి, చౌటిజగదీశ్, . శ్రీశైలంయాదవ్,దేవాగౌడ్, జన్ముల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కేతకీ బ్రమరాంబిక సహిత మరకత మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులకు ప్రవచనాలు బోధిస్తున్న శ్రీ మాదవానంద సరస్వతిస్వామి

కలెక్టర్ డాక్టర్ శరత్‌కు ఫిర్యాదు చేస్తున్న నామ రవికిరణ్ దృశ్యం

దుకాణాల అద్దెల్లో అవకతవకలు

-జిల్లా కలెక్టర్‌కు నామ ఫిర్యాదు

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణంలో కొత్తగా ప్రారంభోత్సవం చేసిన ఇంటగ్రేటెడ్ కాంప్లెక్స్‌లోని దుకాణాలను అద్దెకు కేటాయించడంలో పద్ధతి పాటించడం లేదంటూ నాయకులు నామ రవికిరణ్ శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్‌కు ఫిర్యాదు చేశారు. నామా రవికిరణ్ జిల్లా కలెక్టర్‌కు అందచేసిన ఫిర్యాదు పత్రం ప్రకారం...కాంప్లెక్స్ వెనుక భాగం, ముందు భాగం, మొదటి, రెండవ అంతస్థుల్లోని దుకాణాలన్నింటికి హర్ఏక్ మాల్‌గా 20వేల రూపాయల అద్దెను నిర్ణయిస్తూ మున్సిపల్ శాఖ అధికారులు వేలం పాటకు సిద్ధపడటం తగదని సరికాదని వివరించారు. దుకాణాల విస్తీర్ణం, వరుస క్రమాలను అనుసరించి మధ్య తరగతి వ్యాపారస్తులను దృష్టిలో పెట్టుకుఇన దుకాణాలకు వేలం వేసేలా చర్యలు తీసుకోవాలని నామా రవికిరణ్ జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు

నర్సాపూర్, జనవరి 7 .ప్రభాతవార్త: గొల్లపల్లిలో గత మూడు రోజులుగా శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు ఆలయ నిర్మాణాదాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ ఉత్సవాల్లో బాగంగ శనివారం మాజీ పార్లమెంట్ సభ్యులు భూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి లు మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఆలయ నిర్మాణదాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ వారికి ఘన స్వాగతం పలికారు. అంతేగాక వచ్చిన అతిథులను శాలూవాలతో ఘనంగా సన్మానించారు. అంతేగాక ఇతర బిజెపి నాయకులందరు స్వామిని దర్శించుకన్నారు. ఈకార్యక్రమం లోరాష్ట్ర బిజెపి నాయకులు రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు నరసింహారావు నాయక్, నల్ల రవిగౌడ్, నాగప్రభుగౌడ్, వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, సర్పంచ్ రాజెందర్, వివిద మండలాల ప్రదాన కార్యదర్శులు అశోక్, సాదుల్లా ,కృష్ణ,ఓబిసి మోర్చా నాయకులు అశోక్, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, మండల బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రవీణ్, గొల్లపల్లి అధ్యక్షులు ఉదయ్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు తదితరులు

మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 7, ప్రభాతవార్త: శనివారం సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో బిజెపి పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి అసెంబ్లీ పాలక్ కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ప్రబారి జయశ్రీ పాల్గొనడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం నాడు అసెంబ్లీ నియోజకవర్గంలోని 284 బూతుల నుండి ప్రతి ఒక్కరూ హాజరు కావడం సంతోషంగా ఉంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను కార్యకర్తలకు వివరించారు. జనతా పార్టీ వైపు చూస్తున్నన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కోవూరు సంగమేశ్వర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇంఛార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హత్నూర మండల కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

హత్నూర, జనవరి 7, ప్రభాతవార్త: హత్నూర మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు ఆవుల రాజిరెడ్డి సోమన్నగారి రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరుల ఉపాల్గొన్నారు. అదే విధంగా హత్నూర మండల నూతన కాంగ్రెస్ కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. హత్నూర మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కిష్టయ్య కార్యనిర్వాహక అధ్యక్షులు సత్యం, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్: నర్సింహారెరడ్డి, నర్సింలు, భాస్కర్‌రెడ్డి, నవీన్‌కుమార్, జనరల్ సెక్రెటరీ: శివరాజ్, మహిపాల్‌రెడ్డి, యాద గౌడ్, జగన్ యాదవ్, సెక్రెటరీలు: శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింలు, కృష్ణ గౌడ్, కళ్యాణ్ కుమార్, గోపాల్, శంకరయ్య, వెంకటేశం గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది.

బిజెపి భలోపేతం కోసం ప్రతి కార్యకర్తలు కృషి చేయాలి

నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త: బారతీయ జనతాపార్టీ గ్రామ గ్రామాన భలోపేతం చేయడం కోసం భూత్ కమిటీ సభ్యులు కు అవగాహన కలిగి ఉండాలని అలాగే ప్రతి కార్యక్రర్త బిజెపి పార్టీ పటిష్టవంతంగా ఉండటానికి సైనికుల్లా పని చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ట గార్డెన్‌లో బిజెపి భూత్ కమిటీల సభ్యుల అవగాన వర్చువల్ మీటింగ్ నర్సాపూర్ నియోజకవర్గ అజెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతనలో నిర్వహించారు ఈవర్చువల్ మీటింగ్ సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జె.పి. నడ్డా ఇచ్చిన సందేశాన్ని ప్రొజెక్టర్ స్క్రీన్ పైన వినిపించగా మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రసంగాన్ని భూత్ కమిటీ సభ్యులు తిలకించారు. నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జీ గంగారెడ్డి, జిల్లా నాయకులు సంగసాని సురేశ్, రఘువీరారెడ్డి, పాపగారి రమేవ్‌గౌడ్, బుచ్చెష్‌యాదవ్, గోడ రాజెందర్, పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు నరసింహారావు నాయక్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్, సంజీవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

పార్టీలకు అతీతంగా మండలాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

జహీరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: పార్టీలకు అతీతంగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సూచించారు. శనివారం ఎంపిపి అధ్యక్షులు ఎన్ గిరధర్‌రెడిన అధ్యక్షతన జరిగిన మండల సరస్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముక్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధికి సహకరిస్తోందని గుర్తు చేశారు. గ్రామ పంచాయితీలకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని సర్పంచ్‌లు సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయితీలకు వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించడం సరికాదని, పక్కదారి పట్టించిన నిధులను వెంటనే పంచాయితీ ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలకు నిధులు లేక అభివృద్ధి కుటుం పడుతోందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రారంభంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను సభలో చదివి వినిపించారు. పంచాయితీ నిధులను ప్రభుత్వం ఇతరాలకు వాడుకోవడం ఏమిటని ఆయా గ్రా మాల సర్పంచులు సభలో విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యవ హరిస్తున్న తీరును వెంటనే విరమించుకుని పంచాయితీలకు మంజూరైన నిధులను వారి వారి ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఎంపిడిఓ సుమతి, జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిఓ మహేష్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఓసిని అందజేసిన మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

ఎల్ఓసిని అందజేస్తున్న దృశ్యం

సదాశివపేట, జనవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఖరీముద్దిన్ ఆపరేషన్‌కు సంబంధించిన నిమ్స్ హస్పత్రి ఖర్చు నిమిత్తం 71వేయి ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఎంతో మంది ఉన్నత వైద్యం చేసుకోలేక బాధపడుతున్న సందర్భంలో వారికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేనున్నానని భరోసాతో వైద్యం ఖర్చుల నిమిత్తం ఖలిమోద్దిన్‌కు చెయడం జరిగిందన్నారు. ఇందుకు గాను బాదితుల తరపున సిఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు పట్లోళ్ళ అమరేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కోఆప్షన్ సభ్య లు సలావుద్దిన్, లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణి చేస్తున్న చైర్మన్

అమీన్‌పూర్, జనవరి 7, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వి ఫర్ యు స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన 9,10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో యువత భాగస్వామ్యం పెరగాలని కొరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, చంద్రకళ గోపాల్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, విఫర్‌యు పౌండేషన్ అధ్యక్షులు పి. వినోద్‌కుమార్, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, ప్రవీణ్‌కుమార్, అశోక్, ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ సరఫరా బంద్

న్యాల్‌కల్, జనవరి 7, ప్రభాతవార్త: జహీరాబాద్ 132 కెవి సబ్ స్టేషన్‌లో ఆదివారం మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున ఆదివారం మండలంలోని ఆయా గ్రామాలకు విద్యుత్ సరపరా ఉండదని మండల విద్యుత్ ఏఇ అశ్విని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గం టల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని సూచించారు. సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరపరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు అధికారులకు సహకరించా లని అశ్విని వినతి చేశారు.

రథోత్సవంతో ముగిసిన మల్లిఖార్జునస్వామి జాతర

నర్సాపూర్, జనవరి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లిలో గల శ్రీ కేతకీ బ్రమరాంబిక సహిత మల్లిఖార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్మాణ దాత నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహించగా రథోత్సవంలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వాహకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతుల చే ఉదయం బ్రహ్మముహూర్తంలో రథోత్సవాన్ని ప్రారంబించారు. అనంతరం ఈ రథం గ్రామంలోని పలువీధుల గుండా ఊరేగించారు. భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో , క్షమల్లికార్జునస్వామికి అభిషేకాలు. లగ్నం,అగ్నిగుండాలు, బోనాల , బండ్ల ఊరేగింపు. రుద్రయాగం,పూర్ణాహుతి సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీమలికార్జునస్వామి జాతర ఉత్సవాలకు ఎమెమ్మెల్యే మదన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, సర్పంచ్‌లు నాగులపల్లి సేనాధిపతి, గొల్లపల్లి సర్పంచ్ కృష్ణ , శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర ఉత్సవాల్లో ఆలయ నిర్మాణ దాత ,నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎల్ఎల్ఎం ప్రోగ్రామ్ కోసం స్టడీ స్కాలర్‌షిప్ ప్రకటించిన సియాటెల్ వర్సిటీ

సియాటెల్ యూనివర్శిటీ స్కూల్‌ఆఫ్‌లా నుంచి మాస్టర్ ఆఫ్‌లా ప్రోగ్రామ్‌లో గ్రాడ్యుయేట్‌లా డిగ్రీని సంపాదించాలన్న కోరిక ఉన్నాదానికి ఆర్థిక స్థోమత సరిపోని భారతీయ విద్యార్థులకు శుభవార్త సత్య రావురే మాల ఫ్యామిలీ ఫౌండేషన్ ఇస్తున్న బహుమతికి థ్యాంక్ చెప్పాల్సిందే. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు నేతృత్వం వహిస్తున్నరావు రేమాల మాట్లాడుతూ భారతదేశంలో దేశ భవిష్యత్ న్యాయ అభ్యాసకులతో ఒక వారధి నిర్మించడానికి సియాటెల్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్‌లా చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం తమకు గర్వంగా ఉందన్నారు.

పాఠశాలను తనిఖీ చేస్తున్న డిఇఓ నాంపల్లి రాజేశ్ దృశ్యం

దుమ్మాలు వద్దు-అంకిత భావమే ముద్దు

-ఉపాధ్యాయులతో డిఇఓ రాజేశ్

నాగల్‌గిద్ద, జనవరి 7, ప్రభాతవార్త: అంకిత భావంతో ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలని, విధులకు ఎగనామం పేడితే కఠిన చర్యలు తప్పవని డిఇఓ నాంపల్లి రాజేష్ హెచ్చరించారు. శనివారం మండలంలోని కారముంగి, ముక్తాపూర్, వల్లూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను డిఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు హాజరు పట్టికలతో పాటు పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు డిఈఓ పలు సూచనలు చేశారు. అనుమతులు లేనిదే విధులకు దుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సైతం నిత్యం పాఠశాలకు హాజరవుతూ ఉత్తమ శ్రేణితో ఉత్తీర్ణులు అయ్యేలా చదువును ఆర్జించాలని పేర్కొన్నారు. సమాజ ఉద్ధరణ విద్యార్థుల చేతుల్లో ఉంటుందని, అందుకు విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందుకునేలా ప్రతి ఉపాధ్యాయులు, పోషకులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తే వారు కలకాలం తమను గుర్తించుకుంటారని రమేష్ పేర్కొన్నారు. 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలను తయారు చేసుకోవాలని, అందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

బిసి కార్పోరేషన్‌కు నిధులు కేటాయించండి

సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్

మాట్లాడుతున్న పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

హుస్నాబాద్,జనవరి7,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కార్పోరేషన్‌కు నిధులు కేటాయించకుండా బిసిలను ఇబ్బందులకు గురి చేస్తుందని బిసిసంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్, ఏఐఎఫ్‌బి నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయక పోగా బిసిలలో నిరుద్యోగ రేటు పెరిగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా వ్యాపారం చేసుకుని బతుకుదామనుకుంటే బిసి కార్పోరేషన్‌కు నిధులు సైతం విడుదల చేయడం లేదన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 7లక్షల 80వేల మంది బిసి కార్పోరేషన్ రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు.ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వెంటనే బిసి కార్పోరేషన్‌కు నిధులు మ